ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 05-08-2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు జాతీయ రహదారులను మంజూరు చేయాల్సిందిగా కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి - రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు విజ్ఞప్తి చేశారు.
2. రాష్ట్రంలో ప్రస్తుతం సాగవుతున్న వివిధ పంటల దృష్ట్యా సరిపడా యూరియా తెలంగాణకి సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.
3. పేదల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.
4. మతం ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు.

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఢిల్లీలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్- మల్కాపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి వరకు 4 వరుసల రహదారిని 6 వరుసలు గా విస్తరించడంతో పాటు సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి మేరకు గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 15 వ తేదీన నిర్వహించే ఫైనాన్స్ మీటింగ్ లో ఎన్.హెచ్-65 విస్తరణను ఆమోదిస్తామని.. త్వరితగతిన అంచనాలు రూపొందించి పంపాలని, వెంటనే టెండర్లు పిలుస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ పూర్తి చేసిన నేపథ్యంలో త్వరగా పనులు ప్రారంభించాలని కూడా కేంద్రమంత్రిని వెంకటరెడ్డి కోరారు. అలాగే ఎల్.బి.నగర్ చింతల్ కుంట చెక్ పోస్ట్ నుంచి హయత్ నగర్ వరకు దాదాపు 5 ½ కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్ గా నిర్మించడంతో పాటు నాగ్ పూర్ లో మాదిరిగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ గా నిర్మాణం చేపట్టాలని గడ్కరీకి విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తెలిపారు.

పిఎన్

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తినా, పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి కేంద్రానికి రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు. ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు

కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

పిఎన్

దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో తమ పాలన సాగుతోందని, అందులో భాగంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మల్లాపూర్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఈ రోజు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో 12 వేల కొత్త రేషన్ కార్డుల జారీతో సగటున 50 వేల మందికి సన్నరకం బియ్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

పిఎన్

సిద్దిపేట

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కె.హేమావతి తెలిపారు. ఈ మేరకు ఈరోజు ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లన్నీ పగడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పిటిసి సిద్దిపేట

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

Mulugu

ప్రస్తుత వర్షాకాల అప్రమత్తత చర్యల నేపథ్యంలో ములుగు జిల్లా పరిధిలో చేపడుతున్న విధానాలను పరిశీలించడానికి రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఈరోజు జిల్లాకు సందర్శించారు. కలెక్టర్ దివాకర టి.ఎస్. కలిసి కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద గోదావరి వరద పరిస్థితిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పిటిసి ములుగు

భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఈరోజు సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ  ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి సంజీవరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన హాజరయ్యారు.

పిటిసి భద్రాద్రి

రాజన్న సిరిసిల్ల (సౌండ్ బైట్)

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రైతు శ్రీహరి చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ )

పిటిసి రాజన్న సిరిసిల్ల

మహబూబ్ నగర్ (సౌండ్ బైట్)

తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని, తల్లిపాలతో పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని నారాయణపేట జిల్లా మక్తల్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి మాట్లాడుతూ...

(Byte: ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి)

పిటిసి మమబూబ్ నగర్

BJP

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు తమ పార్టీ వ్యతిరేకం కాదని, మతం ఆధారంగా కోటాలు కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్‌లో కోత విధించి మతపరమైన రిజర్వేషన్ కేటాయించాలనే కాంగ్రెస్ పార్టీ అజెండాను ఆమోదించబోమని అన్నారు. ఈరోజు పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి రామ్ చందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎరువుల విషయంలో కాంగ్రెస్ పార్టీకి సరైన ప్రణాళిక, నియంత్రణ లేకపోవడం

వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. కేంద్రప్రభుత్వం గతేడాది కంటే ఎక్కువగా యూరియా కోట పెంచినా ఎందుకు కొరత వచ్చిందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ఎరువుల విషయంలో దళారీ వ్యవస్థని ప్రోత్సహించడం వల్లనే రైతులకు ఎరువుల కష్టాలు వచ్చాయన్నారు.

(సౌండ్ బైట్ రామ్ చందర్ రావు)

PTC/PP

BANDI SANJAY

కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం- సిట్ ఎదుట మంత్రి ఈ నెల 8వ తేదీన హాజరవుతారు. పోలీసులకు రాసిన ఒక లేఖలో సంజయ్ – తన వ్యక్తిగత సిబ్బందితో కలిసి సిట్ ఎదుట హాజరవుతానని తెలిపారు. సంజయ్ చేసిన వ్యక్తిగత ఫోన్ సంభాషణకు సంబంధించి రికార్డులను, సాక్ష్యాలను దర్యాప్తు సంస్థకు అందజేస్తారని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

PN

WEATHER

రాగల ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ భారీ వర్షాలు కురువవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కరీంనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురవవచ్చని ఆ శాఖ పేర్కొంది. వచ్చే ఐదు రోజుల్లో అన్ని జిల్లాల్లోను అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురియవచ్చునని ఐఎమ్డి తెలిపింది. తెలంగాణాలో నైరుతి రుతు పవనాలు బలహీనపడ్డాయి. గడిచిన 24 గంటల్లో

హైదరాబాద్ లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. సిద్ధిపేట, మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది.

PN

**BANDI SANJAY:** Union Minister Bandi Sanjay will appear before the Special Investigation Team (SIT) on August 8 in connection with the ongoing phone tapping case. In a letter to the police, Sanjay confirmed his presence along with his personal staff on the same day. According to party sources, Sanjay has reportedly collected crucial information and evidence from central intelligence agencies regarding the alleged tapping of phones, including those of judges and even private conversations in homes. He is likely to submit this evidence to the SIT during the questioning. PN 8

**HARISH RAO:** Former Irrigation Minister and senior BRS MLA T Harish Rao today countered the allegations on Kaleshwaram Lift Irrigation Project (KLIP) by the Congress government saying those are 'baseless allegations'. Providing a fact-based presentation supported with multiple documents, Harish Rao said Congress government and Chief Minister Revanth Reddy deliberately distorted facts around Kaleshwaram project to mislead people ahead of local body polls. In a detailed presentation titled "Congress conspiracies on Kaleshwaram project: Commission distortions, facts" at Telangana Bhavan, Harish Rao defended the project as a historic achievement backed by expert advice, Cabinet resolutions and statutory approvals from 11 Central agencies. The former Irrigation Minister also supported the then BRS government decision to shift original barrage site from Tummidi Hatti to Medigadda. He said it was not a political, but a well-considered decision based on expert advice. PN 13

**CONFERENCE:** Minister of State for Information and Broadcasting, Dr L Murugan today said that States and union territories have a big role to play in building a modern, inclusive and efficient media and entertainment ecosystem. He said this while addressing the inaugural National Conference with Information and

Public Relations Secretaries of States and Union territories in New Delhi. Dr Murugan said that the government highly prioritises the entertainment sector and has taken several steps to promote this orange economy. He added steps such as Press Sewa Portal, India Cine hub, International Film Festivals, WAVES Bazaar and the WAVE Summit have transformed the landscape. **[ SB - L Murugan]]**Meanwhile, Information and Broadcasting Secretary Sanjay Jaju said that India has lately witnessed exponential growth for content creation. NSD 11

**PAR-ADJOURN:** Lok Sabha and Rajya Sabha adjourned for the day following opposition uproar over various issues. Proceedings of both the Houses of Parliament were today marred by opposition parties' protest over issue of Special Intensive Revision exercise conducted in Bihar. The Lok Sabha and the Rajya Sabha today witnessed one adjournment before being finally adjourned for the day. When the Lok Sabha assembled after the first adjournment at 2 PM, opposition parties started sloganeering and trooped into the well. The Presiding Officer said, the government is ready for discussion on every issue. Amid din, Lok Sabha passed the Readjustment of Representation of Scheduled Tribes in Assembly Constituencies of the State of Goa Bill, 2024. Despite the Presiding Officer repeated appeal, the protesting members continued with their protest leading to adjournment of the House for the day. Similar scenes were witnessed in the Rajya Sabha also. When the House assembled at 2 PM, opposition parties started a protest demanding discussion on the issue of Special Intensive Revision. Deputy Chairman Harivansh said expressed concern that the House could not transact any substantial business in the Monsoon Session. Amid din, the Rajya Sabha adopted the statutory resolution regarding the extension of President's rule in Manipur for a further period of six month with effect from 13th August 2025 with the voice vote. As the noisy scene continued, the Chair adjourned the House for the day. NSD 20

**BJP:** BRS leader Nalla Manohar Reddy, along with 300 workers from Congress and BRS, joined Bharatiya Janata Party (BJP) in Peddapalli district today. They are welcomed into party by State President Ramchandra Rao who draped party scarves over them. Addressing the gathering, Ramchandra Rao said BJP is steadily expanding across the State as people are disillusioned with the corrupt rule of BRS and the anti-people governance of Congress. He said despite the Centre supplying 12.47 lakh metric tons of urea against the State's requirement of 9.80 lakh metric tons for the 2024–25, fertilizers were diverted to black market due to State government's mismanagement. He alleged that the Congress is trying to include 10 per cent Muslim reservation within the promised 42 per cent BC quota. He called on party cadres to work aggressively for the upcoming local body elections. (**SB**)PTC/PP 11

**HIGHWAY:** Roads and Buildings Minister Komati Reddy Venkat Reddy met Union Road Transport and Highways Minister Nitin Gadkari in New Delhi today to discuss the progress of national highway projects in Telangana and seek central support for key initiatives. The meeting was attended by MPs Suresh Shetkar, Gaddam Vamsi Krishna, Chamala Kiran Kumar Reddy, Raghurami Reddy, and government special representative Jitender Reddy. During the discussions, the minister requested central assistance for the double-decker corridor being constructed from LB Nagar to Hayathnagar. He also sought support for greenfield highway project connecting Hyderabad and Amaravati in Andhra Pradesh, an official statement said. PN 10

**WEATHER:** Heavy rainfall is likely to occur at isolated places across Telangana over the next five days, the Meteorological Centre said today. In its daily weather report, the Met Centre said heavy rain is very likely at isolated locations in Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Nagarkurnool, Wanaparthy, and Jogulamba Gadwal districts during the next 24

hours. Vikarabad, Sangareddy, Medak, and Kamareddy districts are expected to receive heavy rainfall tomorrow. Thunderstorms accompanied by lightning and gusty winds are also likely at isolated places in all districts during the next five days. The Met Centre noted that the southwest monsoon has remained weak over Telangana. In the last 24 hours, heavy to very heavy rain was reported at isolated places in Hyderabad district, while heavy rainfall occurred in Siddipet, Medchal Malkajgiri, and Rangareddy districts. PN 12

**TGSPDCL;** Southern Power Distribution Company of Telangana Limited (TGSPDCL) Chairman and Managing Director, Musharraf Faruqui today stated that they were working towards the goal of zero interruptions in power supply. As part of the special drive, Musharraf Faruqui along with Director Operations Dr. Narsimhulu conducted inspections this morning at various slums and narrow lanes within the Gymkhana Section of the Secunderabad circle. They inspected the LT network. Musharraf Faruqui identified issues like dangling wires, cables with joints, and HG fuse sets without proper insulation, instructing electricity officials to rectify all of them by the evening and send photographs to him as proof. PN 9

**SC:** The Supreme Court today deferred hearing the bail plea of former Telangana Special Investigation Bureau (SIB) chief Prabhakar Rao in the phone tapping case to August 25. The interim relief granted to Prabhakar Rao will continue till the next hearing. The Telangana government also sought time to submit a status report. DESK 5

**HEADLINES**

1. Roads and Buildings Minister Komati Reddy Venkat Reddy meets Union Road Transport and Highways Minister Nitin Gadkari in New Delhi and seeks central support for key initiatives in the State.
2. BJP leader Ramchandra Rao alleges fertilizers are diverted to black market due to State government's mismanagement.

3. Former Irrigation Minister Harish Rao counters allegations on Kaleshwaram Lift Irrigation Project (KLIP) by the Congress government saying those are ‘baseless allegations’.

4. Minister of State for Information and Broadcasting, Dr L Murugan says States and union territories have a big role to play in building a modern, inclusive and efficient media and entertainment ecosystem.

**ORDER**

HIGHWAYS – BJP - HARISH RAO – PAR ADJOURN

**BREAK**

BANDI SANJAY - TGSPDCL – CONFERENCE – WEATHER – SC – OTHER ITEMS IF ANY...